ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్నంగి నాగరాజు

రాజంపేట అర్బన్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ భవనంలో మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు రెండవ వారంలో హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాదిగల సత్తా చూపించాలని పేర్కొన్నారు. పోరాటాలతోనే వర్గీకరణ సాధ్యమవుతుందని తెలిపారు. రాజ్యాంగ ఫలాలు సంపూర్ణంగా దక్కాలంటే వర్గీకరణే ఏకైక మార్గమని, వర్గీకరణ సాధన కోసం మాదిగలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వెలగచర్ల శివయ్య, నాయకులు చేమూరు వెంకటేష్, మందా శివయ్య, బీసీ శేఖర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు రైతులందరికీ చేరాలి

- జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ 'పంజం'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు రైతులందరికి చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింత పటిష్టం చేసి లాభాల బాటలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. పంట సాగుబడిలో విత్తనం మొదలు, దిగుబడి వరకు అన్ని దశల్లో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ జరగాలన్నారు. రైతులకు అవసరమైన, వ్యవసాయాధికారులు ఆమోదించిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా చిరుధాన్యాల సాగు విస్తృతం చేసేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఉపాధి హామీ తరపున మురింగ (మునగ) ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని, మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో వలన రైతులు సకాలంలో పంటలు సాగు చేయలేకపోయారని ప్రత్యామ్నాయ పంటలు సంబంధిత విత్తనములు సబ్సిడీపై అందించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. రైతుభరోసా, పీఎం కిసాన్ పథకాలతో సంవత్సరానికి రూ.13,500 అందజేస్తున్నారని, పంటల బీమా, పంటల నష్టపరిహారం, ఎరువులు, విత్తనాల సరఫరా, సాగు యాంత్రీకరణ పరికరాలు రాయితీపై అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు వినియోగించుకుని అభివృద్ధి చెందుతున్నట్లు చెప్పారు. వివిధ ఉద్యాన పంటల సాగు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. గ్రామాల వారీగా ఆర్బీకేల పరిధిలో వ్యసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకంపై ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే నిర్వహించిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాలలో చర్చించిన అంశాల ప్రతిపాదనలను, గత జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశంలో బోర్డు సభ్యుల నివేదికలను పరిశీలించిన బోర్డు వాటిని ఆమోదం తెలిపారు. గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరణలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు దీన్నేపాడు రవిరాజు, బోదశ వలి, రవి కుమార్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, సహకార, సివిల్ సప్, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పంజం సుకుమార్‌రెడ్డి

నేతన్న నేస్తం కొండంత అండ : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం చేనేతలకు కొండంత అండగా ఉంటుందని, ఆత్మీయ నేస్తంగా మారిందని, ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని కలెక్టర్ గిరీష అన్నారు. ఐదవ విడత వైయస్సార్ నేతన్న నేస్తంను ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి సభ స్థలం నుంచి లాంఛనంగా ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్ నుండి కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, చేనేత, జౌళిశాఖ ఎడి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతన్న నేస్తం లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి ఐదో విడతగా వైయస్సార్ నేతన్న నేస్తం సంబంధించి 6937 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.16.64 కోట్లు జమ చేశామన్నారు. అర్హులైన చేనేతలకు ఒక్కొక్కరికి రూ.24 వేలు జమ చేశామన్నారు. మగ్గం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందిన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేతల జీవితాలలో వెలుగులు నింపి వారిలో చిరునవ్వులు చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఏవైనా కొన్ని కారణాల వల్ల వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా ప్రస్తుతం లబ్ధిపొందలేక పోయిన వారు స్థానిక సచివాలయాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హత ఉండి లబ్ధి చేకూరడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖ జిల్లా అధికారులను, ప్రభుత్వ ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు : 1902 కు కాల్ చేసి తెలుపవచ్చన్నారు. అనంతరం జిల్లాలో ఐదో విడత వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద 6937 మంది లబ్ధిదారులకు రూ.16.64 కోట్లు మెగా చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్, జెసి అందచేశారు.



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్, జెసి

దృఢంగా ఉంటేనే మెరుగైన సేవలు : ఎస్‌పి

మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధర్‌రావు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా నిరంతరం దృఢంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని ఎస్‌పి గంగాధర్‌రావు అన్నారు. పోలీసు మైదానంలో శుక్రవారం నిర్వహించిన సివిల్, ఎఆర్, హోంగార్డ్ పోలీస్ సిబ్బంది కవాతును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది శారీరకంగా దృఢత్వం కలిగి ఉండాలంటే వ్యాయామం, యోగా ప్రతి రోజు చేయాలని అప్పుడే ఆరోగ్యపరంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్య విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య సమస్యలు ఏదైనా ఉంటే జిల్లా పోలీస్ ఆరోగ్య కేంద్రంలో సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పోలీసులు ఆరోగ్యకరంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతామని పేర్కొన్నారు. అనంతరం ఆయన ముఖాముఖి నిర్వహించారు. పోలీసులకు ఆరోగ్యం విద్య తదితర అంశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఏదైనా సమస్య ఉంటే ప్రమాద దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఆస్తుల రక్షణకు చర్యలు

- ఎపిఎస్ఆర్‌టిసి బోర్డు డైరెక్టర్ రాజారెడ్డి

రాజారెడ్డిని సన్మానిస్తున్న ఆర్‌టిసి అధికారులు

ప్రజాశక్తి-పీలేరు

ఆర్‌టిసి ఆస్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రవాణా సంస్థ బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్‌టిసి డిపో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు ఆర్‌టిసి డిపోకు దక్షిణ దిశగా కొత్తగా ప్రహరీ నిర్మాణంతో పాటు, తూర్పు భాగాన ప్రస్తుతం ఉన్న ప్రహరీ ఎత్తు పెంచనున్నట్లు చెప్పారు. తాను బోర్డు డైరెక్టరుగా బాధ్యతలు చేపట్టాక డిపోకు చెందిన విలువైన స్థలం అన్యాక్రాంతం అవడాన్ని గుర్తించి అలా స్థలం ఆక్రమణలకు గురికాకుండా కాపాడ్డానికి తాను ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్‌ను సంప్రదించి, ప్రహరీ నిర్మాణానికి అనుమతులతో పాటు నిధులు కూడా మంజూరు చేయించడం జరిగిందన్నారు. కలికిరి బస్టాండ్ ప్రహరీ నిర్మాణానికి రూ.14 లక్షలు, మొలకలచెరువు బస్టాండు స్థలం ఆక్రమణలకు గురికాకుండా రక్షణ గోడ నిర్మానానికి రూ.5 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజా రవాణా అధికారి పి.రాము మాట్లాడుతూ జూలై నెల ఇప్పటి వరకు పీలేరు ఆర్టీసీ డిపో రూ.11 లక్షలు లాభాలను గడించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పీలేరు పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ స్థలాన్ని కాపాడుకోవడం కోసం 330 మీటర్ల పొడవు ప్రహరీ నిర్మాణానికి రూ.40 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. నిర్మాణ పనులు ప్రారంభిస్తూ భూమిపూజ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌టిసి నెల్లూరు జోన్ మాజీ చైర్మన్ జివి.శ్రీనాథ్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోతురాజు, పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్, కాంట్రాక్టర్ తేజ్ దీప్, ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు రాజు, ఎస్ఎం వలి, బస్టాండ్ మేనేజర్ బాబు నాయక్, ఇతర ఉద్యోగులు హాజరయ్యారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి, డిపిఒ

పరిసరాల శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-రాయచోటి

పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ గిరీష అన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ్ 2023 లక్ష్యాలపై పోస్టర్లను శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యతను మెరుగుపరచలన్నారు. పారిశుధ్యం, పరిశుభ్రత పట్ల కమ్యూనిటీలలో అవగాహన కల్పించలన్నరు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో ప్రవర్తనా మార్పులను తీసుకురావలన్నారు. మెరుగైన ఆరోగ్యం, జీవితం కోసం సరైన పారిశుద్ధ్య నమూనాను అనుసరించడానికి సంఘాలను ప్రేరేపించలన్నారు. పారిశుధ్యం వారి మొత్తం ఆరోగ్యం, సంతోషంతో ఎలా ముడిపడి ఉందో ప్రజలకు తెలియజేయలన్నారు. డిపిఒ ధనలక్ష్మి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలోని ప్రముఖ ప్రదేశాల్లో పోస్టర్లను అతికించాలన్నారు. కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాయచోటి

ఉద్యోగుల సమస్యలను సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మిని విసి హాలులో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలాగా ఉద్యోగస్తులకు కూడా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచించారన్నారు. ప్రతి నెలా మూడవ శుక్రవారం మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు ప్రభుత్వ ఉద్యోగుల ఫిర్యాదుల స్వీకరణ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు తమ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవచ్చనిపేర్కొన్నారు. ఉద్యోగుల ప్రత్యేక స్పందన కార్యక్రమంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి పిఆర్సి అమలు, ఇంక్రిమెంట్లు, సర్వీస్ రెగ్యులరైజేషన్ తదితరాలలో అర్జీలు వచ్చాయన్నారు. వీటన్నిటిని సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని అర్జీలను హెచ్ఒడిలకు పంపాలన్నారు. అధికారులు ప్రతి సమస్యను పాజిటివ్‌గా తీసుకొని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు వింటున్న కలెక్టర్ గిరీష

ఆస్పత్రి పనులను పరిశీలిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

ఆగస్టు లోపు ఆస్పత్రి భవనం పూర్తి చేయాలి

- సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-పీలేరు

పట్టణంలో రూ.24 లక్షల వ్యయంతో ప్రభుత్వం చేపట్టిన 100 పడకల ఆస్పత్రి నిర్మాణం పనులు ఆగస్టు చివరిలోగా పూర్తి కానున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్థానికంగా నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణం పనుల వివరాలను తెలియజేశారు. భవన నిర్మాణాన్ని ఆధునిక పద్ధతుల్లో అన్ని సౌకర్యాలతో నిర్మాణం జరుగుతోందన్నారు. ఆస్పత్రికి వచ్చే ఇన్ పేషంట్స్, అవుట్ పేషెంట్స్ కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నట్లు చెప్పారు. అన్ని విభాగాల వైద్యులు, వైద్య సిబ్బంది ఉంటూ రోగులకు వైద్య సేవలు చేయడానికి వీలుగా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడానికి గుత్తేదారు చంద్రమోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సూచనల మేరకు ఆసుపత్రిని అందమైన ప్రాంగణంగా తీర్చిదిద్దుతూ, నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిటిఎ నాయకులు

చలో విజయవాడకు తరలిరండి

ప్రజాశక్తి-రాయచోటి

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ ఆఫీసర్స్ జెఎసి రేపు విజయవాడలో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి తరలిరావాలని బిటిఎ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తపేటలోని బిటిఎ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన ప్రమోషన్లలో రిజర్వేషన్లకు తూట్లు పొడిచే కార్యక్రమానికి పూనుకున్న దరిమిలా మన హక్కులను రక్షించుకోవడం కోసం ఈనెల 23న విజయవాడలో జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. 2001వ సంవత్సరంలో 85 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 16(4)ను సవరించి ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ కాన్ సీక్వెన్షియల్ సీనియార్టీని తయారు చేశారని తెలిపారు. కార్యక్రమంలో బిటిఎ ట్రెజరర్ గోపాల్ దాస్, రాజశేఖర్, నాయకులు జి.వెంకటరమణ, రాచరాయుడు, బిటిఎ వీరబల్లి మండల అధ్యక్షులు ఇర్షాద్, బాలిపోగురెడ్డయ్య, నాగముని నాయక్ పాల్గొన్నారు.

సహకార సంఘాల పటిష్టతకు కృషి

రాయచోటి: జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పటిష్టవంతానికి కృషి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణకి సంబంధించి జిల్లా స్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమిటీ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల యొక్క కంప్యూటరీకరణకి కావాల్సిన ముఖ్యమైన పరికరాలు కంప్యూటర్, విపిఎన్, మల్టీ ఫంక్షన్ డివైసెస్, యుపిఎస్, బయోమెట్రిక్ స్కానర్ మొదలగునవి జిల్లాలోని 41 సంఘాలు ఏకీకృతం కావడానికి అవసరం రాష్ట్ర స్థాయికి నివేదిక పంపాలని సూచించారు. రాష్ట్ర స్థాయికి నివేదిక పంపడానికి కమిటీ సమావేశంలో ఆమోదం తీర్మానించారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి, చిత్తూరు, కడప, డిసిసిబి సిఇఒలు, నాబార్డ్ డిడిఎం, చిత్తూరు, కడప డిపిడిఎం, సొసైటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, కార్మికులు

పనికితగ్గ వేతనం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓపయ్య, సిఐటియు మండల కన్వీనర్ నరసింహ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిముట్లు, యూనిఫారం, సబ్బులు, నూనె, చెప్పులు, టవళ్లు, కుట్టు ఛార్జీలు సక్రమంగా అందించాలని తెలిపారు. మరణించిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉపాధి కల్పించాలని, ఉద్యోగ విరమణ పొందినవారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రమణ, సురేష్, జి.రమణ, రవిశంకర్, మల్లికార్జున, సాలమ్మ, ప్రమీల, వరలక్ష్మమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

కాపు సంక్షేమ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శరత్‌బాబు

ప్రజాశక్తి-రాయచోటి

కాపు సంక్షేమ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను నియమిస్తూ నియమిస్తూ మాజీ ఎంపీ హరిరామజోగయ్య ఆదేశాలు ఇచ్చారని శరత్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులుగా ఉంటూ అనేక సేవలు అందించానన్నారు. దీనికి గుర్తింపుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారన్నారు. తన నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా నాయకులు మస్తాన్ రాయల్, జిల్లా అధ్యక్షులు రెడ్డిరాణిలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న బలిజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో ఉన్న బలహీన వర్గాల ఐక్యత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 26వ తేదీన విజయవాడలో నిర్వహించే ఎపి విద్యుత్ ట్రేడ్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమ సన్నాహక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని విద్యుత్ ఉద్యోగ, కార్మిక సంఘం నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక డిఇ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిఆర్‌సి చర్చలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ, ఎనర్జీ అసిస్టెంట్లతో సహా ఏ ఒక్క అంశాన్ని తేల్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్జీవో సంఘాలను లోబరుచుకుని తప్పుడు పిఆర్‌సి ప్రకటించిందని, విద్యుత్ రంగంలో కూడా ప్రయోగించాలని ప్రభుత్వం, విద్యుత్ సంస్థ యాజమాన్యాలు ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. విద్యుత్ రంగంలోని కార్మికుల పోరాట చరిత్రను ప్రభుత్వం, యాజమాన్యాలు విస్మరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, శ్రీనివాసులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి బాలక ృష?, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర, మణి, శేఖర్, సుబ్బరాయుడు, నాగేశ్వరరావు, రుక్మిణమ్మ, శ్రావణి పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తప్పల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పన ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు, చేరికలపై సహకరించాలని కలెక్టర్ గిరీష వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఓటర్ల జాబితా సవరణపై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ గిరీష పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21వ తేదీ నుండి నెల రోజులపాటు బిఎల్‌ఒలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు, తొలగింపులు, స్త్రీ పురుష నిష్పత్తి, బోగస్ ఓట్లు, తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల నమోదు పారదర్శకంగా చేపట్టి ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలన్నారు. సుమోటోగా ఓటర్లను తొలగించడం కానీ, చేర్చడం గానీ ఉండదని ప్రతి అంశాన్ని బిఎల్వోలు జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేస్తారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిఎల్ఎలను నియమించుకొని అందుకు సంబంధించిన జాబితా తమకు పంపాలన్నారు. 18 నుండి 19 సంవత్సరాల లోపు యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఓటర్లు ఓటరు జాబితాలో తమ ఓటు ఉందో లేదో చూసుకుని ఓటు లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు.జనవరి-1, 2024కి, 18 ఏళ్లు వచ్చేవారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు.ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు మాత్రమే తొలగింపులు, చేర్పులు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 20 జులై 2023 నాటికి 668552 మంది పురుషులు, 685071 మంది స్త్రీలు, 136 మంది హిజ్రాలు మొత్తం 1353759 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం పోలింగ్ స్టేషన్లు 1577, బిఎల్‌ఒలు 1577 మంది ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఓటరు జాబితా ప్రధాన భూమిక పోషిస్తుందని, జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్న సభ్యులు

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఎస్‌బివిడి సభా సంస్థలలో గురువారం నూకల దశరథరామయ్య భార్య సులోచనమ్మ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 512 మార్కులు సాధించిన పి.భావనకు రూ.4వేలు, 501 మార్కులు వచ్చిన ఎస్.హజీజా, కౌశర్‌కి రూ.3వేలు, నగదు అందించారు. ఇంటర్మీడియట్‌లో ఎంపిసిలో 1000 మార్కులకు గాను 900 మార్కులు సాధించిన ఎస్.మాల ఓబులమ్మకి రూ.3,500, మొదటి ఎంపిసిలో 470 మార్కులకు గాను 445 మార్కులు వచ్చిన ఎ.లిఖితారెడ్డికి రూ.3500లు మెరిట్ స్కాలర్‌షిప్ నగదును పంపిణీ చేశారు. స్కాలర్‌షిప్ పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చలమయ్య, కరస్పాండెంట్ శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్‌పర్సన్ కృషి అభినందనీయం

ప్రజాశక్తి-కలికిరి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి కొరకు సంస్థ చైర్‌పర్సన్ మధుబాల చేస్తున్న కృషి అభినందనీయమని కలికిరి శాఖ గ్రంథాలయాధికారి విజయకుమార్ పేర్కొన్నారు. చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు పాఠకులకు, విద్యార్థులకు అవసరమైన ఆధ్యాత్మిక, పోటీపరీక్షలు, కథలు, నవలా పుస్తకములు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సమ్మర్ క్యాంపును విజయవంతముగా నిర్వహించినందుకు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి ఉత్సాహ పరిచారని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నటువంటి మహిళా చైర్పర్సన్‌పై ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

మెరుగైన వైద్య సేవలందించండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ ఆస్పత్రిని శుక్రవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఖలీల్ అహ్మద్, భీమగాని ప్రభాకర్‌రెడ్డి, వేమిలేటికోట సర్పంచ్ రవీందర్‌రెడ్డి, రాపూరివారిపల్లి, వైసిపి జిల్లా ప్రచారకార్యదర్శి అయూబ్‌బాషా, మాజీ సర్పంచ్ గౌతమ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి రామ సుబ్బారెడ్డి, జీవి.రామకృష్ణ, సి.ఆర్.చిన్నికృష్ణ, గుంతవారిపల్లి శివారెడ్డి, కనకంటి రాజన్న, జెసిఎస్ కన్వీనర్ రెడ్డిహరి, కో-ఆప్షన్‌మెంబర్ నాసిర్, నరసింహనాయుడు, రమేష్‌రెడ్డి, చిన్నపరెడ్డి, ఎస్.సద్దాం, టి.సల్మాన్, పి.రఫీ, సాయి, ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిన వారితో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

వైసిపిలోకి 30 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కెవిఆర్‌ఆర్ పురం అరుంధతివాడ గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. పార్టీలో చేరిన సుబ్బనరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి కుల, మత, పార్టీలకతీతంగా నవరత్నాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తురని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, స్థానిక నాయకులు ఆకేపాటి శంకర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ నారాయణ, సర్పంచ్ ఆది లక్ష్మమ్మ, పెంచలయ్య, చిన్నయ్య, రమేష్, వేమయ్య పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ఏడుగురికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని శ్రీ జ్ఞానంబికా డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన 24/7 సంస్థ శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలో ఏడుగురు విద్యార్థులకు అడ్వైజర్ ఉద్యోగానికి ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండంట్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.27లక్షల వేతనం అందిస్తారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ సురభి, రమాదేవి, అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపల్ రాఘవేంద్రకుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ సి.మహేష్‌బాబు అభినందించారు.

వేతనాలు పెంచాలని విఆర్‌ఎల నిరసన

ప్రజాశక్తి-రామాపురం

విఆర్‌ఎలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతంతో తాము గ్రామంలో విఆర్‌ఎలుగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా మొదటిగా అధికారులకు తెలిపేది విఆర్‌ఎలేనని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆగస్టు 7, 8వ తేదీలలో ఆగస్టు 28న జగనన్న చెబుదాం చలో విజయవాడ కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం తహశీల్దార్ అరవింద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు రియాజ్, మహబూబ్‌బాషా, రామకృష్ణ, కాంతమ్మ, స్వర్ణకుమారి, గంగులయ్య, కాంతమ్మ, గాయత్రి, రాజగోపాల్, రామచంద్ర, సుబ్బరాయుడు, షానవల్లి, భాస్కర్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న విఆర్‌ఎలు

'మణిపూర్' దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

మణిపూర్‌లో అటవీ గిరిజన మహిళలను నగ్నంగా ప్రదర్శన జరిపి, అడ్డొచ్చిన తండ్రిని సోదరుని చంపి పైశాచిక అత్యాచారం జరిపిన, దోషులను కఠినంగా శిక్షించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, మహిళా సంఘం ఐద్వా నాయకులు, ఎస్.శ్రీలక్ష్మి రైల్వే కోడూరులో సిఐటియు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. మతోన్మాదన తలకెక్కిన కొందరు అగ్రవర్ణాలు, దేశం తలదించుకునే విధంగా అమానుష పద్ధతులు, ఆదివాసి మహిళలను నగ్నంగా పైశాచికంగా అత్యాచారం చేసిన దుర్మార్గులని, తక్షణ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళకు బిజెపి ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రధానమంత్రికి సుప్రీంకోర్టు సుమోటో హెచ్చరించిన తర్వాతే స్పందించడానికి 70 రోజుల సమయం పట్టిందా అని ప్రశ్నించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని తెలిపారు. కార్యక్రమంలో ఎన్.రమాదేవి, రాధాకుమారి, పద్మ, సుధామణి, దుర్గా వెన్నెల పాల్గొన్నారు.

మోడీ బాధ్యత వహించాలి

మదనపల్లె అర్బన్ : మహిళలను వివస్త్రను చేసి, ప్రపంచం ముందు నగ్నంగా నిలబెట్టిన మణిపూర్ మహిళల ఉదంతానికి ప్రధాని మోడీ బాధ్యత వహించి, వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, ప్రధాని పదవికి రాజీనామా చేయాలని విసికె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఎంతటి అల్లర్లనైనా గంటల్లోనే అదుపు చేయగల సైన్యం, సామర్థ్యం మన దేశానికి ఉన్నా, ఆరు నెలలుగా మణిపూర్ తగలబడుతుంటే ప్రధాన మంత్రి ఏందుకు అదుపు చేయలేక పోతున్నారని అయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి చేతగానితనం వల్లే మణిపూర్ అడవిబిడ్డలపై అంతటి అఘాత్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దేశంలో జరుగుతున్న దారుణాలపై బలమైన పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలన్నారు.

పుల్లంపేట : నిరసన వ్యక్తం చేస్తున్న ఐద్వా నాయకులు

వచ్చే ఎన్నికల్లో టిడిపిదే విజయం

చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం

రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్‌రాజు పేర్కొన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు దగా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాతో ప్రజలకు ఇసుక దొరకడం కరువైందని, ఇసుక బంగారాన్ని తలపిస్తూ భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసిన ప్రభుత్వం ఇదేనన్నారు. ఒక వైపు బటన్ నొక్కి ప్రజలకు ఆర్థిక భరోసా అందిస్తున్నామని చెబుతూనే మరో చేత్తో విద్యుత్ చార్జీలు, చెత్త పన్ను, లిక్కర్ ధరలపెంపు, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించలేక పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి శ్రేణుల దాడులు, భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. చంద్రబాబుతో భవిష్యత్ గారెంటీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. గతంలో టిడిపిని వీడి వైసిపిలో చేరిన వారు ఆ పార్టీ నేతల నిజ స్వరూపం, పాలన చూసి విసిగి వేసారి పోయారని తిరిగి టిడిపి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబు దూరదృష్టి కల్గిన నేతని సంపదను సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయగల దమ్మున్న పాలకుడన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రజారంజక పాలన అందిస్తారన్నారు. మహాశక్తి పథకం ఆడబిడ్డనిధి కింద 18 నుండి 60 సంవత్సరాల లోపు మహిళలకు నెలా నెలా రూ.1500లు, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పేరుతో కుటుంబంలో విద్యార్థులు ఎంత మంది ఉంటే అందరికీ ఏటా పదిహేను వేలు ఇస్తారని అన్నారు. రూ.యువగళం పేరుతో యువకులకు రూ.3వేలు నిరుద్యోగభృతి, బిసి లకు రక్షణ పూర్ టు రిచ్ పథకాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడతాయన్నారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు.

అద్దేపల్లి ప్రతాప్‌రాజు

ఓటర్ల జాబితా సరిచూసుకోవాలి

రాజంపేట : సమీక్ష సమావేశంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్యంరెడ్డి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఓటర్ల జాబితాలో ఓట్లు ఉన్నాయో లేదో అన్ని పార్టీలకు చెందిన నాయకులు సరిచిసుకోవాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యంరెడ్డి తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా వచ్చిన నిబంధనల ప్రకారం రెండు కిలోమీటర్ల లోపు దూరం ఉండే పోలింగ్ స్టేషన్లోనే ఓటర్లకు వారి ఓట్లు ఉండే విధంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎక్కువ దూరంలో ఉన్న బూత్‌ల్లో ఎవరైనా ఓట్లు కలిగి ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఓటరు కు సంబందించిన మార్పులు, చేర్పులు ప్రక్రియ ఇక నుంచి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. అన్ని పార్టీల నాయకులు తమ ప్రాంతాలలో ఉన్న ఓటర్ల జాబితాను ఒకసారి పరిశీలించి వాటిలో ఏవైనా మార్పు, చేర్పులు, తొలగింపులు ఉంటే తమకు తెలియజేస్తే వాటిని సవరణ చేస్తామని చెప్పారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో అద్దెకు ఉండేవారికి తరచూ చిరునామా మారుతూ ఉంటుందని అలాంటి ఓటర్ల వివరాలను బిఎల్‌ఒలకు ఎప్పటికప్పుడు తెలిపి సరిచేసుకోవాలన్నారు. ఈనెల 22 నుంచి ఆగస్టు 22 వరకు అన్ని గ్రామాలలో ఓటరు జాబితాపై ఇంటింటి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత నెల రోజులు పాటు ఫోటోలు మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రాల సరిహద్దుల వంటి అంశాలపై అధికారులు చర్యలు చేపడతారని అన్నారు. జనవరి 5 నుంచి చివరిగా ఓటరు జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని మండలంలోని ఓబనపల్లె 57 పోలీస్ స్టేషన్ నందు బిఎల్‌ఒలు ఓటర్ల పరిశీలనను తహశీల్దార్ రామమోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో ఓటర్ల పరిశీలన కార్యక్రమం ప్రారంభమైందని ఓటర్లకు సంబంధించి ఫారం ఎనిమిదిలో తప్పొప్పులను నమోదు చేయడం, ఆధార్, ఫోటో అప్లోడ్ చేస్తున్నారని అన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలో బిఎల్‌ఒలు అందరూ ఇంటింటికి తిరిగి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటరు జాబితాను సరిచేయాలని తహశీల్దార్ నరసింహా కుమార్ సూచించారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. 18 ఏళ్ల వయస్సు నిండిన వారిని ఓటు ఎక్కించే విధంగా చర్యలు తీసుకోవడం, మరణించిన ఓటర్ల వివరాలు తెలుసుకొని మరణ ధ్రువీకరణ పత్రంతో ఆ ఓట్లు తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

పార్లమెంట్‌లో 'యుసిసి'కి మద్దతివ్వం

ప్రజాశక్తి-నందలూరు

యుసిసి బిల్‌పై అభద్రతా భావంతో ఉన్న ముస్లిం మైనార్టీలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్లమెంటులో మద్దతు ఇవ్వమని ప్రకటన చేయడంతో నందలూరు మండల మైనార్టీ జిల్లా వక్ఫ్‌బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలను శాలువాతో సన్మానించి హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో సయ్యద్ బషీర్, మున్వర్‌బాషా, నవాబ్‌జాన్, రఫీ, కరిముల్లాఖాన్, వైసిపి మండల కార్యదర్శి ఇక్బాల్, వాలం టీర్లు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చాం :'గడికోట'

ప్రజాశక్తి-గాలివీడు

వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎగువ గొట్టివీడు కస్పాలో గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని అర్హులు సమీపంలోని గ్రామ సచివాలయాల్లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణరెడ్డి, సర్పంచ్ మల్లికార్జుననాయుడు, ఎంపిటిసి చిన్నపరెడ్డి , మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మున్సిపాలిటీ పరిధిలోని 34, 35 వార్డులకు నీరుగట్టువారి పల్లెలోని రామిరెడ్డి లే అవుట్ నందు కౌన్సిలర్లు బండి శివయ్య, ఎస్.వి.రమణల అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్య మంత్రి పాలన స్వర్ణ యుగాన్ని గుర్తుచేస్తోందన్నారు కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు జింక చలపతి, నూర్‌ఆజాం, సచివాలయాల కన్వీనర్ మునిశేఖర్, కౌన్సిలర్లు వెంకట శివారెడ్డి, బి.ఎ.ఖాజా, ఈశ్వర్ నాయక్, సరితా బాల గంగాధర్ రెడ్డి, బండి మనోహర్, శారదరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు : 'మేడా'

ప్రజాశక్తి-నందలూరు

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పిచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద నూతనంగా నిర్మించిన నాగిరెడ్డిపల్లి-2,సచివాలయాన్ని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, కాంట్రాక్టర్ అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి , సింగల్ విండో అధ్యక్షులు పాలగిరి సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి సోమిశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పూర్వ ఉపాధ్యాయునికి పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మండలంలోని సామకోటవారిపల్లి పంచాయతీ ఎర్రంవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు వరప్రసాద్‌రావును ప్రస్తుత ఉపాధ్యాయులు బి.వి.రమణ, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, మధ్యాహ్నం భోజన నిర్వహకులు, గ్రామస్తులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా సత్ప్రవర్తనతో విద్యార్థులు నడుచుకొనేలా ఉపాధ్యాయులు వరప్రసాదరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సందర్భంగా ఆయనను దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వి రమణ, విద్యార్థుల తల్లిదండ్రులు, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** జడ్‌పి బాలుర పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పురుషోత్తమరెడ్డికి ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి రావడంతో చిట్వేలి జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్లిన పురుషోత్తమరెడ్డిని శుక్రవారం మండల ఉపాధ్యాయ సంఘం ఎంఇఒగా చక్రేనాయక్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అస్మత్‌ఖాన్, రామకృష్ణ, వేణు ఘనంగా సన్మానం చేశారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే

ప్రజాశకిక్త-తంబళ్లపల్లి

ముఖ్యమంత్రి సహకారంతో తంబళ్లపల్లెను ఆదర్శ నియోజ కవర్గంగా నిలపడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపిడిఒలో కార్యాలయంలో తంబళ్లపల్లి, పరిషతోపు పంచాయతీల జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వెంటనే ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో పాచోఒలే ఇర గం సుబ్బారెడ్డి , రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, సర్పంచులు నీలూఫర్, పార్వతమ్మ, ఎంపిపి అనసూయమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు జమల్‌బాషా, డిఎల్‌డిఒ లక్ష్మీపతి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

ఎస్‌టి బిల్లు ఆమోదానికి కృషి చేయండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వాల్మీకి బోయల ఎస్‌టి రిజర్వేషన్ బిల్లు సాధన లక్ష్యంగా ఆ సంఘాల నాయకులు ఢిల్లీలో తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. మూడు రోజులుగా ఎపికి చెందిన ప్రముఖులను కలుస్తూ వినతి పత్రాలు అందిస్తున్నారు. శుక్రవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, విఆర్‌పిఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు పొదల నరసింహులు, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి, విఆర్ పిఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయల ఎస్‌టి రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసేందుకు ఎంపీ మిథున్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వాల్మీకులకు ఎస్‌టి బిల్లును ఆమోదిస్తే అధికార వైసిపికే ఎపిలో సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. కార్యక్రమంలో విఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ రవిందర్ చౌదరి, వాల్మీకి సీనియర్ నేత ఆదోని వెంకన్న, కప్పట్రాల్ల మల్లికార్జున, పత్తికొండ నరేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న వాల్మీకి బోయ సంఘం నాయకులు



డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ శివశంకర్‌రెడ్డి

డిజిటల్ తరగతులతో విజ్ఞానం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులు మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎపిమోడల్ స్కూల్లో 6, 7, 8, 9, 10 తరగతి డిజిటల్ తరగతులు ప్రారంభించారు. తెలుగు , హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రంతో పాఠాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ తరగతులు పేద విద్యార్థులకు వంలాంటిదని ప్రతి విద్యార్థీ క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని అందులో విద్యా సామగ్రి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అన్నారు. ప్రతి విద్యార్థీ డిజిటల్ తరగతులలో సభ్యులను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు శ్రీకళ, విజయకుమారి, విజయ, నాగయ్య, సుధాకర్, నిత్య, పూజయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సుమియా హఫీసాభాను, అరుణకుమారి, భారతి, ప్రసాద్, మురళీ నాయక్, సోమశేఖర్ నాయక్, రసూల్, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

25న విద్యా సంస్థల బంద్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

వైసిపి ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25న విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చామని టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి.శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల పెంపుదలపై చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని అన్నారు.సంక్షేమ హాస్టల్స్ ను ఆధునికరించి మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలని కోరుతూ, అమ్మఒడి పథకం విద్యార్థులందరికీ వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వల్లెపు శివకుమార్, నియోజకవర్గ నాయకులు గోపాల్‌కృష్ణ, రాహుల్, ధన, సాయి పాల్గొన్నారు.

ఎంజెఆర్‌లో వైభవంగా 'ఉత్సవ్-2కె23'

ప్రజాశక్తి-పీలేరు

స్థానిక పీలేరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉత్సవ్ -2కె23 కార్యక్రమం వైభవంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధా కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక చిత్తూరు రోడ్డులోని ఎంజెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్ర మానికి ప్రముఖ సినీ హీరోయిన్ ఆక్సాఖాన్, కేరళ వాయిద్య కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వారు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా సినీ హీరోయిన్ ఆప్సాఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ఆసక్తి చూపి అన్నింటా రాణించడానికి తగిన కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవలె విడుదలైన డిప్లోమా, బిటెక్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారం ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్

మాట్లాడుతున్న ఆక్సాఖాన్

జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

నేషనల్ సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూఢిల్లీ సౌత్ ఇండియన్ శాఖ, తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 2023 ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుంచి తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ రాజ్‌కుమార్, నేషనల్ సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూఢిల్లీ సౌత్ ఇండియన్ విభాగం చైర్మన్ డాక్టర్ ఎం.అనిల్ కుమార్, రాయలసీమ రీజినల్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సాహిత్యం రచన, కవులు, సంగీతం, కళాకారులు, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి నాట్యం,కోలాటం బృందం, చిత్రలేఖనం , శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య,వైద్యం, ఇంద్రజాలం, ముఖాబినయం, హరికథ, ఒగ్గు కథ, బుర్రకథ, రంగస్థలం కళాకారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ,ప్రజా ప్రతినిధులు మరియు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-రాజంపేట

పట్టణంలో నూనెవారిపల్లి రోడ్‌గల తోటారామయ్య క్లీనిక్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రామయ్య తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి తిరుపతి రేడియంట్ ఆస్పత్రికి చెందిన పల్మనాలజీ వైద్య నిపుణులు డాక్టర్ రెడ్డివరప్రసాద్, బాబు దార హాజరు కానున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరం లో బీపి, షుగర్, ఊపిరి తిత్తుల సామర్థ్య పరీక్షలు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

సాంకేతిక నైపుణ్యతపై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట

బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్‌ఇ, ఎఐడిఎస్, ఎఐఎంఎల్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్ అనే అంశంపై బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు, అధ్యాపకులకు గెస్ట్‌లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఇఒ లైఫ్ ఆఫ్ టెక్నాలజీస్ అండ్ డిఎఫ్ క్రాన్ సెక్యూరిటీజి భరత్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సైబర్ సెక్యూరిటీ, ఎథిఖల్ హాకింగ్ అనే అంశంపై ఎలా నైపుణ్యతను పెంపొందించుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌ఎంవి నారాయణ, సిఎస్‌ఇ విభాగాధిపతి డాక్టర్ ఎం సుబ్బారావు, ఎఐడిఎస్ విభాగాధిపతి డాక్టర్ పి పణీంద్రకుమార్ రెడ్డి, ఎఐఎంఎల్ విభాగాధిపతి హరికృష్ణ, కార్యక్రమ కన్వీనర్ ఎన్ మెరిన్ ప్రసన్న కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి ఆత్మరక్షణ అవసరం : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పోలీసు సిబ్బందికి ఆరోగ్యం, ఆత్మరక్షణ ఎంతైనా అవసరమని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు ఆదేశాల మేరకు డిఎస్‌పి కార్యాలయం ఆవరణలో పోలీస్ సిబ్బందికి వీక్లీ పెరేడ్ సందర్భంగా ఫిజికల్ ఫిట్‌నెస్, ఆత్మరక్షణకు సంబంధించి విధి నిర్వహణలో అప్రమత్తతకు సంబంధించి మెలకువలు తెలిపారు. కార్యక్రమంలో టూటౌన్ సిఐ ఎస్ మురళీకృష్ణ , తాలూకా సిఐ సత్యనారాయణ, రూరల్ సిఐ ఒ.శివాంజనేయులు, ట్రాఫిక్ ఇన్‌ఛార్జి శ్రీకృష్ణయ్య, టూ టౌన్ ఎస్‌ఐ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోలీసులకు నిర్వహిస్తున్న ఫిజికల్ పిట్‌నెస్ కార్యక్రమంలో డిఎస్‌పి కేశప్ప